# సంగ్రహణాత్మక మదింపు ప్రశ్నాపత్రం - బ్లూప్రింట్

## [పేపర్-I వనరుల అభివృద్ధి, సమానత (భూగోళశాస్త్రం, అర్థశాస్త్రం)]

**మార్కులు : 40** **సమయం : 2 గం॥ 45 ని.లు.**

## బ్లూ ప్రింట్

| | Essay Questions | Short Answer Questions | Very Short Answer Questions | Objective Questions | |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య<br>ప్రశ్నల భారత్వం | **(4)**<br>**(4 మా)** | **(6)**<br>**(2 మా)** | **(7)**<br>**(1 మా)** | **(10)**<br>**(1/2 మా)** | విద్యా ప్రమాణం మొత్తం మా॥ |
| **విద్యాప్రమాణం** | | | | | |
| విషయావగాహన | 1(4 మా) | 2 (2 మా)<br>(2×2=4 మా) | 3 (3 మా)<br>(3×1=3 మా) | 10 (1/2 మా)<br>(10×1/2=5 మా) | 16 మా |
| ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, వ్యాఖ్యానించటం | 1 (4 మా) | – | – | – | 4 మా |
| సమాచార నైపుణ్యాలు | 1<br>(4 మా) | 1<br>(2మా) | | | 6 మా |
| సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించుట | – | 2<br>(2 మా) | – | – | 4 మా |
| పట నైపుణ్యాలు | 1 (4మా) | – | 2 (1 మా) | – | 6మా |
| ప్రశంస, సున్నితత్వం | – | 1<br>(2మా) | 2<br>(1 మా) | – | 4 మా |
| | | | | మొత్తం = | 40 మా |

# సంగ్రహణాత్మక మూల్యాంకనం - మాదిరి ప్రశ్నాపత్రం - 1

## సాంఘికశాస్త్రం పేపర్-I

## [వనరుల అభివృద్ధి, సమానత (భూగోళశాస్త్రం, అర్థశాస్త్రం)]

**మార్కులు :40** **సమయం : 2 గం॥ 45 ని.లు.**

**I ఈ క్రింది వ్యాసరూప ప్రశ్నలలో నాల్గింటిని రాయండి. 4 × 4 = 16 మా**

**సమాధానములను 12 నుండి 15 వాక్యాలలో రాయండి.**

1. ఎ) బహుళ జాతి కంపెనీలు ప్రపంచీకరణను ప్రోత్సహించడానికి గల కారణాలను వివరించండి. (వి.అ.)

(లేదా)

బి) హిమాలయాలలోని వివిధ శ్రేణుల గురించి వివరించండి. (వి.అ.)

2. ఎ) కింది పేరాను చదివి, మీ అభిప్రాయాలు రాయండి.

వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలను అందరూ కోరుకుంటారు. కానీ ఈ రంగంలోని ఉపాధి అవకాశాలు చాలా నిదానంగా పెరుగుతున్నాయి. ఫలితంగా అధికశాతం కార్మికులకు చాలా తక్కువ వేతనానికి అవ్యవస్థీకృత ఉద్యోగాలు తప్పించి మరోదారిలేదు. వీళ్ళుతరచు దోపిడికి గురవుతుంటారు. చాలా తక్కువ, అది కూడా క్రమం తప్పకుండా ఉండదు. వ్యవస్థీకృత రంగంలోని కార్మికుల ఉద్యోగాలు పోవటం కూడా సాధారణంగా చూస్తూ ఉంటాం. ఫలితంగా వీళ్లు కూడా తక్కువ వేతనానికి అవ్యవస్థీకృత రంగంలో పని చేయాల్సి వస్తుంది. అంటే మరింత పని అవసరంతో పాటు అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు రక్షణ, మద్దతు అవసరం. (ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, వ్యాఖ్యానించడం)


(లేదా)

బి) కింది పేరాను చదివి, భారతదేశ శీతోష్ణస్థితిపై వ్యాఖ్యానించండి.

భారతదేశంలోని దక్షిణాది ప్రాంతం భూమధ్యరేఖకి దగ్గరగా ఉష్ణమండలంలో ఉంది. ఈ కారణంగా ఈ ప్రాంతంలో సగటు ఉష్ణోగ్రతలు ఉత్తరప్రాంతం కంటే ఎక్కువగా ఉంటాయి. కన్యాకుమారిలో శీతోష్ణస్థితి భోపాల్ లేదా ఢిల్లీ శీతోష్ణస్థితి కంటే భిన్నంగా ఉండటానికి ఇది ఒక కారణం. భారతదేశం సుమారుగా $8^0$ఉ-$37^0$ఉ రేఖాంశాల మధ్య ఉంది. భారతదేశాన్ని కర్కటరేఖ ఇంచుమించు రెండు సమభాగాలుగా చేస్తుంది. కర్కటరేఖకు దక్షిణప్రాంతం ఉష్ణమండలంలో ఉంది. కర్కటరేఖకు ఉత్తర ప్రాంతం సమశీతోష్ణమండలంలో ఉంది. (ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, వ్యాఖ్యానించడం)

3. ఎ) క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి, ప్రశ్నలకు జవాబులు రాయండి. (సమాచార నైపుణ్యాలు)

*గ్రాఫ్ 2 : భారతదేశ జనాభా : స్త్రీ, పురుష నిష్పత్తి*




**ప్రశ్న :** 1. పైన ఇచ్చిన గ్రాఫ్ మనకు ఏ విషయాన్ని తెలుపుతుంది?

2. ఏ సంవత్సరంలో అతి తక్కువ స్త్రీ, పురుష నిష్పత్తి నమోదయింది?

3. ఎన్ని సంవత్సరాలకు ఒకసారి స్త్రీ, పురుష నిష్పత్తిని లెక్కగట్టారు?

4. స్త్రీల సంఖ్య 935 కంటే ఎక్కువగా ఎన్నిసార్లు నమోదయింది?

(లేదా)

బి) క్రింది పట్టిక భారతదేశంలో సాగుకింద ఉన్నభూమిని మిలియన్ హెక్టార్లలో చూపిస్తుంది (స.నై.)

| సంవత్సరం | సాగువిస్తీర్ణం (మిలియన్ హెక్టార్లలో) |
|---|---|
| 1950 | 120 |
| 1960 | 130 |
| 1970 | 140 |
| 1980 | 140 |
| 1990 | 140 |
| 2000 | 140 |
| 2010 | 140 |

పై పట్టిక ఆధారంగా భారతదేశంలో సాగు కింద ఉన్న భూముల గురించి 4 వాక్యాలు రాయండి.

4. ఎ) భారతదేశ అవుట్‌లైన్ మ్యాపులో కింది వానిని గుర్తించండి. (పట నైపుణ్యాలు)

1) ఆరావళి పర్వతాలు 2) న్యూఢిల్లీ 3) బంగాళాఖాతం 4) నర్మదానది

(లేదా)

బి) ఆంధ్రప్రదేశ్ అవుట్‌లైన్ మ్యాపులో కింది ప్రదేశాలను గుర్తించండి. (పట నైపుణ్యాలు)

1) హైదరాబాదు 2) ఆదిలాబాదు జిల్లా 3) కొల్లేరు సరస్సు 4) గోదావరి నది

**II స్వల్ప సమాధాన ప్రశ్నలు**

**ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములను 5 లేక 6 వాక్యాలలో వ్రాయండి. 6 × 2 =12 మా**

5. పెద్ద రైతులకు, చిన్న రైతులకు మధ్యన ఉండే భేదాలను రాయండి. (విషయ అవగాహన)

6. ప్రజా పంపిణీ వ్యవస్థను వివరించండి. (విషయ అవగాహన)

7. కింది సమాచార పట్టికను పరిశీలించి ఒక నివేదికను తయారు చేయండి. (సమాచార నైపుణ్యాలు)

| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యతశాతం (2011) | బడికి హాజరవుతున్న పిల్లల శాతం |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్ ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |

8. ప్రజలు గ్రామాల నుండి పట్టణాలకు అధికంగా వలస వెళ్ళడం వలన ఏ ఏ సమస్యలు వస్తాయని మీరనుకుంటున్నారు? (సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించుట)

9. లింగ వివక్షను రూపుమాపడానికి కొన్ని మార్గాలను సూచించండి.(సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించుట)

10. సేంద్రియ వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణకు ఏ విధంగా తోడ్పడుతున్నది. (ప్రశంస, సున్నితత్వం)

**III అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు :**


**ఈ క్రింది ప్రశ్నలకు 2 లేదా 3 వాక్యాలలో సమాధానములను రాయండి. 7 × 1 = 7 మా॥**

11. వివిధ దేశాల అభివృద్ధిని పోల్చడానికి ఏ యే అంశాలను పరిగణలోనికి తీసుకోవాలి? (విషయఅవగాహన)

12. డెల్టా ప్రాంతాలు వ్యవసాయపరంగా ఎందుకు అభివృద్ధి చెందాయి? (విషయావగాహన)

13. పోషకాహారంలో ఏమేమి ఉండాలి? (విషయఅవగాహన)

✳ కింది పటాన్ని పరిశీలించి, ప్రశ్నలకు జవాబు లివ్వండి. (పటనైపుణ్యాలు)




పటం 2 : భారతదేశం–ఉత్తర దక్షిణ, తూర్పు–పడమరల విస్తీర్ణం, ప్రామాణిక రేఖాంశం

14. భారతదేశం ఏ ఏ అక్షాంశాల మధ్య విస్తరించి ఉంది? (పట నైపుణ్యాలు)

15. భారతదేశానికి వాయవ్యంలో ఉన్నదేశమేది? (పట నైపుణ్యాలు)

16. నదులు మానవ జీవితానికి ఏ విధంగా ఉపయోగపడతాయి. (ప్రశంస, సున్నితత్వం)

17. ఆహార భద్రతపై ఏ ఏ అంశాలను అమలు పరచాలని మీరు అనుకుంటున్నారు? (ప్రశంస, సున్నితత్వం)

**IV లక్ష్యాత్మక ప్రశ్నలు**

**కింది వానిలో సరియైన సమాధానమును సూచించు అక్షరాన్ని బ్రాకెట్‌లో రాయండి. 10 × 1/2 = 5మా॥**

18. భారతదేశ ప్రామాణిక కాలం, గ్రీన్‌విచ్ ప్రామాణిక కాలానికి సమయం ముందుంటుంది. ( )

1) 5 గం. 2) 6 గం. 3) 4 1/2 గం. 4) 5 1/2 గం.

19. లింగ వివక్ష అంటే ............ ( )

1) స్త్రీ, పురుషులు 2) స్త్రీ, పురుషులను అసమానంగా చూడటం

3) స్త్రీలు 4) పురుషులు

20. ఈ క్రింది వానిలో అవ్యవస్థీకృత రంగానికి చెందినది ............... ( )

1) బ్యాంకులు 2) ప్రభుత్వ పాఠశాలలు 3) చిన్నరైతు వ్యవసాయం 4) రైల్వేలు

21. ఈ కింద ఇవ్వబడిన ఏ ప్రాంతాలలో అన్నిటికన్నా ఎక్కువ ఉష్ణోగ్రత ఉంటుంది? ( )

1) ధృవ ప్రాంతాలు 2) భూమధ్య రేఖకు దగ్గరగా ఉండే ప్రాంతాలు

3) సమశీతోష్ణ మండల ప్రాంతాలు 4) భూమధ్య రేఖకు దూరంగా ఉండే ప్రాంతాలు

22. ఈ కింది వానిలో ఏ నది రెండు నదులు కలువగా ఏర్పడుతుంది? ( )

1) గోదావరి నది 2) గంగానది 3) బ్రహ్మపుత్రానది 4) సింధూనది

23. బ్రహ్మపుత్రానది కైలాస పర్వతాలలోని ................. వద్ద జన్మిస్తుంది. ( )

1) సతప్‌నాథ్ 2) మానస సరోవరం 3) త్రయంబక్ 4) నాసిక్

24. ఒక చదరపు కిలోమీటరు విస్తీర్ణంలో ఉన్న జనాభాను .................... అంటారు. ( )

1) జనాభా 2) జనసాంద్రత 3) జనాభా పెరుగుదల 4) జనాభా తగ్గుదల

25. ఒక దేశం కంటే ఎక్కువ దేశాలలో ఉత్పత్తులను నియంత్రించే సంస్థలను ...............అంటారు. ( )

1) ప్రభుత్వ కంపెనీ 2) అవ్యవస్థీకృత రంగం 3) ఏక జాతి సంస్థ 4) బహుళ జాతి సంస్థలు

26. ప్రభుత్వం ఆహార పదార్థాలను ప్రజలకు ............... ద్వారా అందచేస్తాయి. ( )

1) ప్రైవేటు కంపెనీ 2) ప్రజా పంపిణీ వ్యవస్థ 3) సూపర్ బజార్ 4) బహుళ జాతి వ్యవస్థ

27. ఉత్తరాఖండ్‌లో ప్రారంభమైన చిప్కో ఉద్యమ లక్ష్యం ....................... ( )

1) అటవీ సంరక్షణ 2) భూ సంరక్షణ 3) నదీ సంరక్షణ 4) వ్యవసాయాభివృద్ధి

# సమాధాన పత్రాల మూల్యాంకనం - 1
## (Points of Evaluation of Answer Scripts)

**1ఎ) వ ప్రశ్న : 4 మా**

| | |
|---|---|
| ❍ నాలుగు కారణాలు రాస్తే | 2 మార్కులు |
| ❍ కారణాలను వివరిస్తే | 2 మార్కులు |

**1బి) వ ప్రశ్న : 4 మా**

| | |
|---|---|
| ❍ 3 శ్రేణుల పేర్లు రాస్తే | 3 × 1/2 = 1 1/2 మా |
| ❍ 3 శ్రేణులను వివరిస్తే | 2 1/2 మా |

**2ఎ) వ ప్రశ్న : 4 మా**

| | |
|---|---|
| ❍ 4 ముఖ్యాంశాలకు ఒక్కొక్క మార్కు. | 4 × 1 = 4 మా |

**2బి) వ ప్రశ్న : 4 మా.**

| | |
|---|---|
| ❍ 1 వాక్యం వివరణతో వ్యాఖ్యానిస్తే | 2 మా |
| ❍ 2 అంతకన్నా ఎక్కువ వాక్యాల వివరణతో వ్యాఖ్యానిస్తే | 4 మా |

**3ఎ) వ ప్రశ్న : 4 మా**

| | |
|---|---|
| ❍ ఒక్కొక్క జవాబుకు 1 మార్కు | 4 × 1 = 4 మా |

**3బి) వ ప్రశ్న : 4 మా**

| | |
|---|---|
| ❍ 4 వాక్యాలతో విశ్లేషిస్తే | 4 మా |

**4ఎ) వ ప్రశ్న : 4 మా**

| | |
|---|---|
| ❍ ఒక్కొక్క సరియైన గుర్తింపుకి 1 మార్కు | 4 × 1 = 4 మా |

**4బి) వ ప్రశ్న : 4 మా**

| | |
|---|---|
| ❍ ఒక్కొక్క సరియైన గుర్తింపుకి 1 మార్కు | 4 × 1 = 4 మా |

**5వ ప్రశ్న : 2 మా**

| | |
|---|---|
| ❍ ఒక్కొక్క భేదానికి 1/2 మార్కు | 4 × 1/2 = 2 మా |

**6వ ప్రశ్న : 2 మా**

- ఒక్కొక్క వాక్యానికి 1/2 మార్కు
- 4 ముఖ్యాంశాలు వ్రాస్తే 4 × 1/2 = 2 మా

**7వ ప్రశ్న : 2 మా**

- మూడు అంశాలను రాస్తే 1 మా
- మూడు అంశాలను పోల్చితే 1 1/2 మా
- మూడు అంశాల పోలికలు, భేదాల ద్వారా విశ్లేషిస్తే 2 మా

**8వ ప్రశ్న : 2 మా**

- 4 సమస్యలు రాస్తే 4 × 1/2 = 2 మా

**9వ ప్రశ్న : 2 మా**

- 4 మార్గాలను సూచిస్తే 4 × 1/2 = 2 మా

**10వ ప్రశ్న : 2 మా**

- 4 అంశాలు వ్రాస్తే 4 × 1/2 = 2 మా

**11 వ ప్రశ్న నుండి 17 వ ప్రశ వరకు :** ఒక వాక్యంలో జవాబు రాస్తే 1 మా

**18 నుండి 27 వరకు :** సరైన సమాధానం రాస్తే 1/2 మా

# సంగ్రహణాత్మక మూల్యాంకనం - మాదిరి ప్రశ్నాపత్రం-2

## సాంఘిక శాస్త్రం - పేపర్-II - బ్లూప్రింట్

### [సమకాలీన ప్రపంచం, భారతదేశం (చరిత్ర-పౌరశాస్త్రం)]

మార్కులు : 40 సమయం : 2 గం॥ 45 ని॥లు

## బ్లూ ప్రింట్

| | Essay Questions | Short Answer Questions | Very Short Answer Questions | Objective Questions | |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య<br>ప్రశ్నల భారత్వం | (4)<br>(4 మా) | (6)<br>(2 మా) | (7)<br>(1 మా) | (10)<br>(1/2 మా) | మొత్తం |
| విద్యాప్రమాణం | | | | | |
| విషయావగాహన | 1(4మా)<br>(1×4=4 మా) | 2 (2 మా)<br>(2×2=4 మా) | 3 (1 మా)<br>(3×1=3 మా) | 10 (1/2 మా)<br>(10×1/2=5 మా) | 16 మా |
| ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, వ్యాఖ్యానించటం | 1 (4 మా) | – | – | – | 4 మా |
| సమాచార నైపుణ్యాలు | | 1 (2 మా)<br>(1×2=2 మా) | 4<br>(4×1=4మా) | | 6 మా |
| సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించుట | 1<br>4(మా) | – | – | – | 4 మా |
| పట నైపుణ్యాలు | 1 (4మా)<br>(1×4=4 మా) | 1 (2మా)<br>(1×2=2మా) | – | – | 6మా |
| ప్రశంస, సున్నితత్వం | – | 2<br>(2×2=4 మా) | – | – | 4 మా |
| | | | | మొత్తం = | 40 మా |

# సంగ్రహణాత్మక మూల్యాంకనం - మాదిరి ప్రశ్నాపత్రం - 2

## సాంఘిక శాస్త్రం - పేపర్-II

## [సమకాలీన ప్రపంచం, భారతదేశం (చరిత్ర-పౌరశాస్త్రం)]

**మార్కులు :40** **సమయం : 2 గం॥ 45 ని.లు.**

**I ఈ క్రింది వ్యాసరూప ప్రశ్నలలో నాల్గింటిని రాయండి. 4 × 4 = 16 మా**

**సమాధానంను 12 నుండి 15 వాక్యాలలో రాయండి.**

1. ఎ) ఆధునిక యుద్ధాలకు పారిశ్రామికీకరణ కారణమయిందని ఎలా చెప్పగలవు? (వి.అ.)

(లేదా)

బి) లోక్ అదాలత్ ప్రయోజనాలేవి? (వి.అ.)

2. ఎ) కింది పేరాను చదివి 'బ్రిటీషువారి విభజించి పాలించు' పై వ్యాఖ్యానించండి. (ఇ.పా.వ్యా.)

నిరాశతో తమ పాలనపై తిరగబడుతున్న భారతీయులతో ఎలా వ్యవహరించాలో బ్రిటన్‌కు తెలియలేదు. ప్రజలపై కాంగ్రెస్‌కు ఉన్న పట్టు బలహీనపడేలా చేసి దానిని దండించటానికి గల మార్గాలకోసం చూశారు. దేశప్రజలకు ప్రాతినిధ్యం వహించటానికి కాంగ్రెస్‌కు ఏమి అధికారం ఉందంటూ అనుమానాలను లేవనెత్తసాగారు. ఇదే అదనుగా 'విభజించి పాలించు' అన్న సిద్ధాంతాన్ని వాళ్లు పూర్తిస్థాయిలో అమలు చేశారు.

ఈ దిశగా బ్రిటిష్ ప్రభుత్వం ముస్లిం లీగు ప్రణాళికలకు మద్దతు ఇచ్చి, ప్రోత్సహించి కాంగ్రెస్‌కి ఇచ్చే ప్రాముఖ్యతను తగ్గించసాగింది. ఈ కాలంలోనే ముస్లిం లీగు, ఎం. ఎ. జిన్నా వంటి నాయకులు ప్రజారాజకీయాలలో క్రియాశీల పాత్ర పోషించసాగారు.

(లేదా)

బి) కింది పేరాను చదివి సామాజిక మార్పు కోసం రాజ్యాంగం ఏమి చేసిందో వ్యాఖ్యానించండి. (ఇ.పా.వ్యా)

సామాజిక మార్పునకు దోహదం చేసే అనేక అంశాలు రాజ్యాంగంలో ఉన్నాయి. అంటరానితనాన్ని నిషేధించటం గురించి మీరు చదివారు. దీనికి ఒక మంచి ఉదాహరణ రాజ్యాంగంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లను కల్పించటం. ఈ బృందాలు తరతరాలుగా ఎదుర్కొన్న అన్యాయాలను అధిగమించటానికి, వాళ్ల ఓటు హక్కుకి సరైన అర్థాన్ని ఇవ్వడానికి సమానత్వంకి కేవలం సమానత్వానికి హక్కు ఇస్తే సరిపోదని రాజ్యాంగ నిర్మాతలు విశ్వసించారు. వాళ్ల ప్రయోజనాలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక రాజ్యాంగ చర్యలు అవసరం. అందుకనే షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రయోజనాలను కాపాడటానికి శాసన సభా స్థానాల రిజర్వేషను వంటి అనేక ప్రత్యేక అంశాలను రాజ్యాంగ నిర్మాతలు కల్పించారు. ఈ వర్గాలకు ప్రభుత్వరంగ ఉద్యోగాలలో రిజర్వేషన్లకు కూడా రాజ్యాంగం అవకాశం కల్పించింది.

3. ఎ) స్వాతంత్ర్యం రాక మునుపు బ్రిటీషువారిని పారద్రోలడమే రాజకీయ పార్టీల పని. ప్రస్తుతం మనదేశంలోని వివిధ రాజకీయ పార్టీలు ఏ పనులు చేస్తున్నాయో తెలుపండి. (స.ప్ర.)

(లేదా)

బి) పొరుగు దేశాలతో శాంతి, సంబంధాలు నెలకొల్పడానికి మనదేశం చేపట్టాల్సిన చర్యలను సూచించండి.

4. ఎ) ప్రపంచ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి. (పటనైపుణ్యాలు)

1) ఫిన్‌లాండ్ 2) రష్యా 3) జర్మనీ 4) జపాన్

(లేదా)

బి) 1) ఇంగ్లాండు 2) ఫ్రాన్స్ 3) అమెరికా సంయుక్త రాష్ట్రాలు 4) న్యూఢిల్లీ


## II స్వల్ప సమాధాన ప్రశ్నలు :

**ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములను 5 లేదా 6 వాక్యాలలో వ్రాయండి. 6 × 2 =12 మా**

5. రష్యన విప్లవం వలన సమాజంలో వచ్చిన మార్పులను ఏవైనా నాలుగింటిని పేర్కొనండి. (వి.అ.)

6. భారత జాతీయ సైన్యంలో భారత సైనికులు చేరడానికి కారణాలేమిటి? (వి.అ.)

7. 2014 సాధారణ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు గెలిచిన సీట్ల సంఖ్యను సూచించే కింది 'పై' రేఖా చిత్రాన్ని పరిశీలించి, రాజకీయ పార్టీల బలబలాలను విశ్లేషించండి. (స.వై.)





మొత్తం స్థానాలు : 543

2014 సాధారణ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు బలబలాలు.

8. కింది భారతదేశ పటాన్ని పరిశీలించి, ప్రశ్నలకు జవాబివ్వండి. (ప.నై.)

1) హైద్రాబాద్ రాష్ట్రానికి సరిహద్దుగా ఉన్న రాష్ట్రాలేవి?

2) మొత్తం ఎన్ని రాష్ట్రాలు ద్వీపకల్ప దక్షిణ ప్రాంతాలలో ఉన్నాయి?




*చిత్రం 18.3 : రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణకు ముందు ద్వీపకల్ప దక్షిణ ప్రాంతంలో వివిధ ప్రాంతాలను చూపించే చిత్రం*

9. భాషావిధానం జాతిఐక్యతకు ఎలా దోహదపడుతుంది. (ప్ర.సు.)

10. ఐక్యరాజ్యసమితి ఆశయాలలో మీకు నచ్చినవి నాలుగింటిని రాయండి. (ప్ర.సు.)

**III అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు :**

**వీనిని 2 లేదా 3 వాక్యాలలో సమాధానమును రాయండి. 7 × 1 = 7 మా॥**

11. ప్రపంచ యుద్ధాల తరువాత ఏ రెండు దేశాల నాయకత్వం కింద మిగతా దేశాలు కూటములుగా ఏర్పడ్డాయి? (వి.అ.)

12. అలీనోద్యమం అంటే ఏమిటి? (వి.అ.)

13. రెండవ ప్రపంచయుద్ధ కాలంలో జపాన్‌లోని ఏ రెండు నగరాలపైన అణుబాంబులు వేయటం జరిగింది? (వి.అ.)


కింది బార్ గ్రాఫ్‌ను పరిశీలించి, ప్రశ్నలకు జవాబివ్వండి. (స.నై.)

14. ఏ సంవత్సరంలో అత్యధిక సవరణలు చేయబడ్డాయి?

15. 1951-60లో ఎన్ని సవరణలు చేసారు?

16. రాజ్యాంగం అమలులోనికి వచ్చిన దగ్గరి నుండి 2013వ సంవత్సరం వరకు చేసిన మొత్తం సవరణలు ఎన్ని?

17. రాజ్యాంగ సవరణ అంటే ఏమిటి?




*రేఖాచిత్రం 17.1 : 1950, జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటినుంచి 2013 వరకు దాదాపు 99 సవరణలు చేశారు.*

**IV లక్ష్యాత్మక ప్రశ్నలు :**

**కింది వానిలో సరియైన సమాధానమును సూచించు అక్షరాన్ని బ్రాకెట్‌లో రాయండి. 10 × 1/2 = 5మా॥**

18. కింది వానిలో ఏ హక్కు ద్వారా ప్రభుత్వానికి సంబంధించిన రికార్డు రూపంలో ఉన్న విషయాలను తెలుసుకోవచ్చు?

1) స్వేచ్ఛా హక్కు 2) సమాచార హక్కు ( )

3) వాక్ స్వాతంత్ర్యపు హక్కు 4) పత్రికా హక్కు

19. దూబగుంటలోని మహిళలు ఈ క్రింది వానిలో దేనికి వ్యతిరేకంగా పోరాడారు? ( )

1) మద్యపానం 2) నదీ ప్రాజెక్టు 3) ఋణాల సేకరణ 4) సైనికచర్య

20. తమిళ తీవ్రవాదుల చేత హత్యగావించబడిన భారతదేశ ప్రధాని ( )

1) ఇందిరా గాంధి 2) రాజీవ్ గాంధి 3) జవహర్‌లాల్ నెహ్రూ 4) మహాత్మాగాంధి

21. కింది వానిలో ఏ రెండు దేశాల మధ్య సరిహద్దుగా మెక్‌మోహన్ రేఖను గీశారు? ( )

1) భారత్–శ్రీలంక 2) భారత్–పాకిస్తాన్ 3) భారత్–నేపాల్ 4) భారత్–చైనా

22. 19767 ఎన్నికలలో ఏ పార్టీ కాంగ్రెస్‌ను ఓడించి అధికారంలోకి వచ్చింది? ( )

1) భారతీయ జనతాపార్టీ 2) జనతాపార్టీ

3) జనసంఘ్ 4) జనతాదల్ (యు)

23. ఆహార ఉత్పత్తికి సంబంధించిన విప్లవం ................... ( )

1) హరిత విప్లవం 2) నీలి విప్లవం

3) నర్మదా బచావో ఆందోళన్ 4) సామాజిక విప్లవం

24. భారత రాజ్యాంగ రచన ముసాయిదా సంఘానికి అధ్యక్షుడు ................. ( )

1) జవహర్‌లాల్ నెహ్రూ 2) డా॥ బి.ఆర్. అంబేద్కర్

3) మహాత్మా గాంధీ 4) బాల గంగాధర తిలక్

25. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశంలో వివిధ సంస్థానాలను విలీనం చేసిన నాయకుడు ................... ( )

1) మహాత్మా గాంధి 2) జవహర్‌లాల్ నెహ్రూ

3) సర్దార్ వల్లభభాయి పటేల్ 4) బి.ఆర్. అంబేద్కర్

26. ఆధునిక చైనా నిర్మాతగా ................... ని పిలుస్తారు. ( )

1) మావో 2) గోర్‌బచెవ్ 3) బ్రిజ్నేవ్ 4) చియాంగ్

27. హిట్లర్ ................... దేశానికి చెందిన నియంత. ( )

1) ఫ్రాన్స్ 2) ఇటలీ 3) జర్మనీ 4) ఇంగ్లాండ్

# సమాధాన పత్రాల మూల్యాంకనం - 2
## (Points of Evaluation of Answer Scripts)

**1ఎ) వ ప్రశ్న : 4 మా**

- ఒక్కొక్క కారణానికి 1/2 మార్కు
- 8 కారణాలు రాస్తే 8 × 1/2 = 4 మా

**1బి) వ ప్రశ్న : 4 మా**

- ఒక్కొక్క ప్రయోజనానికి 1 మార్కు
- ఏవైనా నాలుగు ప్రయోజనాలు రాస్తే 4 × 1 = 4 మా

**2ఎ) వ ప్రశ్న : 4 మా**

- విభజించు-పోలించు యొక్క అర్థం మాత్రం రాస్తే 2 మా
- అర్థం రాసి, ఏవైనా రెండు అంశాలతో వివరిస్తే 4 మా

**2బి) వ ప్రశ్న : 4 మా.**

- రాజ్యాంగం చేసిన ఏవైనా 4 మార్పులు రాస్తే 4 × 1/2 = 2 మా
- 4 మార్పులు రాసి వివరిస్తే 4 × 1 = 4 మా

**3ఎ) వ ప్రశ్న : 4 మా**

- ఏవైనా 4 పనులు రాస్తే 4 × 1/2 = 2 మా
- 4 పనులు రాసి వివరిస్తే 4 × 1 = 4 మా

**3బి) వ ప్రశ్న : 4 మా**

- ఏవైనా 8 చర్యలు రాస్తే 8 × 1/2 = 4 మా

**4ఎ) వ ప్రశ్న : 4 మా**

- 4 × 1 = 4 మా

**4బి) వ ప్రశ్న : 4 మా**

- 4 × 1 = 4 మా

**5వ ప్రశ్న : 2 మా**

- 4 × 1/2 = 2 మా

**6వ ప్రశ్న : 2 మా**

- ఒక్కొక్క వాక్యానికి 1/2 మా
- 4 కారణాలు రాస్తే 4 × 1/2 = 2 మా

**7వ ప్రశ్న : 2 మా**

- ఒక అంశ విశ్లేషణకు 1/2 మా
- 4 అంశాల విశ్లేషణకు 4 × 1/2 = 2 మా

**8వ ప్రశ్న : 2 మా**

- 2 × 1 = 2 మా

**9వ ప్రశ్న : 2 మా**

- ఒక్కొక్క అంశానికి 1/2 మా
- ఏవైనా 4 అంశాలకు 4 × 1/2 = 2మా

**10వ ప్రశ్న : 2 మా**

- ఒక్కొక్క ఆశయానికి 1/2 మా
- 4 ఆశయాలకు 4 × 1/2 = 2

**11) 1వ** 1 మా

- ఒక్కొక్క దేశం పేరుకు 1/2 మా
- రెండు దేశాల పేర్లకు 2 × 1/2 = 1 మా

**12)** 1మా

- అలీనోద్యమం అంటే ఏమిటో వివరిస్తే 1 మా

**13)** 1 మా

- ఒక్కొక్క నగరం పేరుకు 1/2 మా
- రెండు నగరాల పేర్లు రాస్తే 2 × 1/2 = 1 మా

**14 నుండి 17 వరకు :** 4 మా

- ప్రతీ సరియైన సమాధానానికి 1 మా.
- నాలుగు సమాధానాలు సరిగా రాప్తే 4 × 1 = 4మా

**18 నుండి 27 వరకు :** 5 మా

- ప్రతీ సరియైన సమాధానానికి 1/2 మా
- అన్ని సమాధానాలు సరిగా రాస్తే 10 × 1/2 = 5 మా

# సంగ్రహణాత్మక మూల్యాంకనం - మాదిరి ప్రశ్నాపత్రం-3

## పేపర్-II - బ్లూప్రింట్

## [సమకాలీన ప్రపంచం, భారతదేశం (చరిత్ర-పౌరశాస్త్రం)]

మార్కులు : 40 సమయం : 2 గం॥ 45 ని.లు.

### బ్లూ ప్రింట్

| | Essay Questions | Short Answer Questions | Very Short Answer Questions | Objective Questions | |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య ప్రశ్నల భారత్వం | (4) (4 మా) | (6) (2 మా) | (7) (1 మా) | (10) (1/2 మా) | మొత్తం |
| విద్యాప్రమాణం | | | | | |
| విషయావగాహన | 1(4 మా) | 2 (2 మా) (2×2=4 మా) | 3 (3 మా) (3×1=3 మా) | 10 (1/2 మా) (10×1/2=5 మా) | 16 మా |
| ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, వ్యాఖ్యానించటం | - | 2 (2 మా) (2×2=4 మా) | - | - | 4 మా |
| సమాచార నైపుణ్యాలు | 1 (4 మా) (1×4=4 మా) | | 2 (1 మా) (2×1=2 మా) | | 6 మా |
| సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించుట | 1 4 (మా) (1×4=4 మా) | - | - | - | 4 మా |
| పట నైపుణ్యాలు | 1 (4మా) (1×4=4 మా) | 1 (2మా) (1×2=2 మా) | - | - | 6మా |
| ప్రశంస, సున్నితత్వం | - | 2 (2 మా) (2×2=4 మా) | - | - | 4 మా |
| | | | | మొత్తం = | 40 మా |

# సంగ్రహణాత్మక మూల్యాంకనం - మాదిరి ప్రశ్నాపత్రం - 3

## పేపర్-II

### [సమకాలీన ప్రపంచం, భారతదేశం (చరిత్ర-పౌరశాస్త్రం)]

**మార్కులు :40** **సమయం : 2 గం॥ 45 ని.లు.**

**I క్రింది ప్రశ్నలకు 12 నుండి 15 వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. 4 × 4 = 16 మా**

1. ఎ) సమాచార హక్కును వివరించండి.

(లేదా)

బి) హిందీ వ్యతిరేక ఉద్యమం ఎందుకు ప్రారంభమయింది? దాని పరిణామాలను వ్రాయండి.

2. ఎ) క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి, ప్రశ్నలకు జవాబివ్వండి.


1) పై గ్రాఫు దేనిని తెలుపుతుంది?

2) అత్యధికంగా ఆయుధాలు తయారయిన సంవత్సరం ఏది?

3) ప్రతి 10 సంవత్సరాలకి సైనిక ఖర్చు ఎందుకు పెరిగి ఉంటుంది?

4) ఆయుధాలపై ధనాన్ని ఖర్చు చేసిన ప్రధాన దేశాలేవి?


**గ్రాఫ్ : 2 ఆయుధ పోటీ**




*1880–1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా-హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు (మూలం: టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాసు,లండన్, 1978)*

(లేదా)

బి) క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి, జవాబులు రాయంది.




*రేఖాచిత్రం 20.1:అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు*

1) పై గ్రాఫ్ దేనిని సూచిస్తుంది?

2) ఏ దేశం అధికంగా అణ్వాయుధాలను నిల్వచేస్తోంది?

3) అణ్వాయుధాల నిల్వలు క్రమేపీ తగ్గడానికి కారణమేమి ఉండవచ్చు?

4) అమెరికా, రష్యాల మధ్య అణ్వాయుధ పోటీ 1945 తరువాత ఎందుకు ఏర్పడి ఉండవచ్చు?

3. ఎ) భారతదేశం ఏ రెండు కూటములలోను చేరక అలీన విధానాన్ని పాటిస్తోంది. అలీన విధానం వలన ఏ ఏ లాభాలు చేకూరవచ్చో మీ ప్రతిస్పందనను తెలియచేయండి.

(లేదా)

బి) భారతదేశం రెండుగా విడిపోయి పాకిస్తాన్ ఏర్పడటం సరియైనదేనని మీరు భావిస్తున్నారా? ఎందుకు?

4. ఎ) ప్రపంచ పటంలో కింది దేశాలను గుర్తించండి.

1) జర్మనీ 2) పాకిస్తాన్ 3) చైనా 4) దక్షిణాఫ్రికా

(లేదా)

బి) 1) ఫ్రాన్సు 2) రష్యా 3) భారతదేశం 4) ఇటలీ

**II ఈ క్రింది ప్రశ్నలకు 5 లేదా 6 వాక్యాలలో సమాధానములు వ్రాయండి. 6 × 2 =12 మా**

5. భారతదేశ సమాఖ్య వ్యవస్థలోని ఏవేని నాలుగు ప్రత్యేకతలను తెలుపండి.

6. కింది పాఠ్యాంశాన్ని చదివి, మీకు అర్థమయిన విషయాన్ని మీ సొంత మాటలలో 4 వాక్యాలలో పొర్కొనండి.


భారతదేశ స్వాతంత్ర అనంతర చరిత్రలో తొలి సంవత్సరాలు నిర్ణయాత్మక పాత్రను పోషించాయనటంలో సందేహం లేదు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటం, సామాజిక, ఆర్థిక మార్పులను తీసుకురావడం, ప్రజాస్వామిక వ్యవస్థ పనిచేసేలా చూడటం అన్నవి దేశ నాయకత్వం ముందున్న ప్రధాన సవాళ్లు. ఈ సమస్యలలో ఒకదానికొకటి సంబంధం ఉండి, సమతౌల్యం దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవలసి వచ్చింది. ఉదాహరణకు ప్రజాస్వామ్యాన్ని పణంగా పెట్టి అభివృద్ధి లక్ష్యాలను, దేశ ఐక్యత, సమగ్రతలను సాధించటానికి లేదు.

7. కింది పేరాను చదివి, కాంగ్రెస్ నాయకత్వంపై వ్యాఖ్యానించండి.

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులను కేంద్ర కాంగ్రెస్ నాయకత్వం తరుచు మారుస్తుండటం, పైనుంచి నాయకులను రుద్దటం ఇక్కడి ప్రజలకు నచ్చలేదు. జాతీయ కాంగ్రెస్ నాయకత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ నాయకత్వానికి తగినంత గౌరవం లభించటంలేదని భావించసాగారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి అవమానం జరిగిందని భావించసాగారు. జనాదరణ ఉన్న సినీ నటుడైన ఎన్.టి. రామారావు (ఎన్‌టిఆర్) ఈ అంశాన్ని చేపట్టాడు. 1982లో తన 60వ పుట్టినరోజునాడు తెలుగుదేశం పార్టీ (తెదేపా) ని స్థాపించాడు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెదేపా కృషి చేస్తుందని అతడు చెప్పాడు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ యొక్క క్రిందిస్థాయి కార్యాలయంగా పరిగణించటానికి వీలు లేదని అతడు వాదించాడు.

8. కింది పటాన్ని పరిశీలించి, ప్రశ్నలకు జవాబులు రాయండి.

**పటం 1 : 1942లో జపాను నియంత్రణలో ఉన్న ప్రాంతం**




1) జపాన్ నియంత్రణలో లేని ఏవేని రెండు దేశాలను పేర్కొనండి.

2) జపాన్ నియంత్రణలో ఉన్న జపాన్ పశ్చిమవైపున ఉన్న రెండు ప్రాంతాలను పేర్కొనండి.

9. మహాత్మాగాంధీలో మీకు నచ్చిన ఏవైనా నాలుగు లక్షణాలను తెలుపండి.

10. యుద్ధాల పరిణామాలను ప్రజలకు తెలుపాలని మీరు అనుకున్నారు. మీరు తయారుచేసే పోస్టర్‌లో ఏ ఏ అంశాలను పొందుపరుస్తారో నాలుగింటిని పేర్కొనండి.

**III అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు : 2 లేదా 3 వాక్యాలలో సమాధానాలు రాయండి. 7 × 1 = 7 మా॥**

11. నర్మదా బచావో ఆందోళన ముఖ్య ఉద్దేశ్యాలను రెండు వాక్యాలలో రాయండి.

12. లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలలో ఏదైనా ఒక దానిని పేర్కొనండి.

13. దేశ విభజన వల్ల తలెత్తిన ఏదైనా ఒక సమస్యను పేర్కొనండి?

14. రాజ్యాంగంలో పొందుపరచబడిన సామాజిక మార్పుకు దోహదం చేసే ఏదైనా ఒక అంశాన్ని పేర్కొనండి.

15. తీవ్ర ఆర్థిక మాంద్యం వల్ల ఏర్పడిన పరిణామాలలో ఏదైనా ఒక దానిని తెల్పండి.

కింది కాలపట్టికను పరిశీలించి, ప్రశ్నలకు జవాబివ్వండి.

కాలపట్టిక – II

| | |
|---|---|
| వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటన | నవంబర్ 9, 1918 |
| హిట్లర్ జర్మనీకి ఛాన్సలర్ గా కావడం | జనవరి 30, 1933 |
| జర్మనీ పోలెండ్‌పై దండెత్తడం, రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబర్ 1, 1939 |
| యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దడెత్తడం | జూన్ 22, 1941 |
| యూధులపై సామూహిక హత్యాకాండ | జూన్ 23, 1941 |
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండవ ప్రపంచ యుద్ధంలో చేరడం | డిసెంబర్ 8, 1941 |
| సోవియట్ సేనలు ఔష్‌విడ్జ్‌కు విముక్తి కల్పించడం | జనవరి 27, 1945 |
| యూరప్‌లో కూటమిగా సాధించిన విజయం | మే 8, 1945 |

16. రెండవ ప్రపంచ యుద్ధం దేనితో ప్రారంభమయింది?

17. హిట్లర్ ఏ దేశం తరపున యుద్ధం చేసాడు.

**IV కింది వానిలో సరియైన సమాధానమును సూచించు అక్షరాన్ని బ్రాకెట్‌లో రాయండి. 10 × 1/2 = 5మా॥**

18. ఈ క్రింది వానిలో ప్రపంచ ఆధిపత్యం కోసం పోటీపడిన దేశం. ( )

1) భారతదేశం 2) జర్మనీ 3) దక్షిణాఫ్రికా 4) కొరియా

19. మొదటి ప్రపంచ యుద్ధ కాలం ( )

1) 1914–1918 2) 1914–1919 3) 1939–1942 4) 1939–1945

20. జార్‌నికొలాస్ II కింది దేశానికి రాజు ( )

1) జపాన్ 2) చైనా 3) కొరియా 4) రష్యా

21. నైజీరియా దేశీయులు ఈ క్రింది వానిలో ఎవరికి వ్యతిరేకంగా పోరాడారు? ( )

1) ఫ్రెంచి వారు 2) డచ్చివారు 3) బ్రిటీషువారు 4) అమెరికన్లు

22. ఈ క్రింది వానిలో హిందువుల ఐక్యత కోసం పోరాడుతున్న సంస్థ ఏది? ( )

1) కాంగ్రెస్ 2) ముస్లింలీగు 3) ఆర్.ఎస్.ఎస్. 4) లోక్‌సత్తా

23. భారతదేశ మొదటి కాంగ్రెసేతర ప్రధానమంత్రి ................... ( )

1) అటల్ బిహారి వాజ్‌పేయి 2) మురార్జీ దేశాయ్

3) దేవ గౌడ 4) ఐ.కె. గుజ్రాల్

24. తెలుగుదేశం పార్టీ స్థాపించబడిన రాష్ట్రం ................... ( )

1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక 3) తమిళనాడు 4) ఒరిస్సా

25. L.T.T.E. తీవ్రవాదులచే హత్యకావించబడిన భారతదేశ మాజీ ప్రధాని ................... పార్టీకి చెందినవాడు.

1) భారతీయ జనతా పార్టీ 2) కాంగ్రెస్ ( )

3) జన సంఘ్ 4) స్వతంత్ర పార్టీ

26. అంతరిక్షంలోకి ప్రవేశించిన మొదటి వ్యక్తి ................... ( )

1) యూరీ గగరిన్ 2) నీల్ ఆమ్‌స్ట్రాంగ్ 3) రైట్ బ్రదర్స్ 4) కల్పనా చావ్లా

27. 1972లో భారతీయ సైనికుల సహాయంతో పాకిస్తాన్ నుంచి విముక్తి పొందిన దేశం ...................

1) పాకిస్తాన్ 2) బంగ్లాదేశ్ 3) బర్మా 4) కొరియా ( )

## సంగ్రహణాత్మక మూల్యాంకనం - మాదిరి ప్రశ్నాపత్రం - 4
## సాంఘికశాస్త్రం పేపర్-I
## [వనరుల అభివృద్ధి, సమానత (భూగోళశాస్త్రం, అర్థశాస్త్రం)]

**సమయం : గం. 2 : 45 ని॥లు** **మార్కులు : 40**

**I ఈ క్రింది వ్యాసరూప ప్రశ్నారూపలు నాల్గింటికి 12 నుండి 15 వాక్యాలలో సమాధానం రాయండి.**

**4 × 4 = 16 మా**

1. ఎ) ఈశాన్య రాష్ట్రాలలో జనసాంద్రత తక్కువగా ఉండటానికి కారణాలు తెలుపండి. (వి.అ.)

(లేదా)

బి) "ఒక దేశ అభివృద్ధి అంటే మానవాభివృద్ధియే". దీనిని సమర్థిస్తూ ఒక వ్యాసం రాయండి. (వి.అ.)

2. ఎ) భారతదేశంలో ఋతుపవనాలు ప్రవేశించే విధానాన్ని వివరించండి. (వి.అ.)

(లేదా)

బి) భారతదేశంలో ఆహారపదార్థం లభ్యత ఏ విధంగా ఉన్నదో తెలుపండి. (వి.అ.)

3. ఎ) ప్రభుత్వం ఖర్చు పెట్టడం ద్వారా కానీ లేక బ్యాంకులు రుణాలు ఇవ్వడం ద్వారా కానీ గాయత్రి తన భూమికి సాగునీరు అందించడానికి బావి తవ్వుకోగలదు. ఈ సాగునీటి ద్వారా గాయత్రి తన భూమిలో రెండవ పంటగా గోధుమ సాగు చెయ్యగలుగుతుంది. 2.5 ఎకరాల గోధుమపంటలో (విత్తనం, నీళ్ళుపెట్టడం, ఎరువులు చల్లటం, కోతకొయ్యటం వంటి అన్ని పనులు కలిపి) ఇద్దరు వ్యక్తులకు 50 రోజుల పాటు పని దొరుకుతుంది. అంటే ఆమెకున్న భూమిలో మరో ఇద్దరికి ఉపాధి దొరుకుతుంది. ఒక ఆనకట్ట కట్టి, ఇటువంటి అనేక రైతుల భూములకు సాగు నీరు అందించడానికి కాలువలు తవ్వామనుకుందాం. దీని ద్వారా వ్యవసాయ రంగంలోనే ఉపాధి అవకాశాలు లభించి అల్ప ఉపాధి వంటి సమస్యలు కొంతవరకు తగ్గుతాయి. (ఇ.అ.చ.వ్యా)

ప్రశ్న : వ్యవసాయ రంగంలో గ్రామీణ పేదరికాన్ని తగ్గించడంపై వ్యాఖ్యానించండి.

(లేదా)

బి) భూగర్భ జలాలకు సంబంధించి ప్రస్తుత చట్టాలు ఇప్పటి పరిస్థితులకు అనువైని కావు. భూమి హక్కుకు, భూగర్భజలాలపై ఉండే హక్కుతో సంబంధం కలపటం అన్నది ఈ నియమాలలో ఉన్న లోపం. భూమిపై నుంచే భూగర్భ జలాలను తోడుకోవాలి కాబట్టి ఈ నియమాలను రూపొందించారు. భూమి కింది నుంచి తీసిన భూగర్భజలాలపై ఆ భూయజమానికి హక్కు ఉందని భావించారు. దీని అర్థం భూగర్భజలంపై భూమి ఉన్న వాళ్ళకే హక్కు ఉంటుంది. భూగర్భజలాల నుంచి ఎంత తోడుకుంటారన్న దానిపై ఎటువంటి పరిమితి విధించలేదు. (ఇ.అ.చ.వ్యా)

**ప్రశ్న:** భూగర్భజలాల వినియోగం పై చట్టాలలో ఉండాల్సిన ముఖ్య నిబంధనలను సూచించండి.

4. ఎ) భారతదేశంలో స్త్రీ శిశుహత్యలు (భ్రూణహత్యలు–Female foeticide) ఎక్కువగా జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతున్నాయో కారణాలు తెలుపండి. (సమ.అం.ప్ర.)

(లేదా)

బి) వలస కుటుంబాలలోని పిల్లలు బడికి వెళ్ళడంలో ఉండే ఇబ్బందులను చర్చించండి.

**II ఈ క్రింది ప్రశ్నలు ఆరింటికి 5 లేదా 6 వాక్యాలలో సమాధానములు వ్రాయండి. 6 × 2 =12 మా**

5. ప్రపంచ వాణిజ్యసంస్థ గూర్చి రాయండి. (వి.అ.)

6. నివాస ప్రాంతాలు ఎందుకు మారుతాయో వివరించండి. (వి.అ.)

7.

**పట్టిక 6 హిమాచల్ ప్రదేశ్‌లో ప్రగతి**

| | హిమాచల్ ప్రదేశ్ | | భారత దేశం | |
|---|---|---|---|---|
| | 1993 | 2006 | 1993 | 2006 |
| (6 సంవత్సరాలు మించిన) ఆడపిల్లల్లో 5 సం॥ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 39 | 60 | 28 | 40 |
| (6 సంవత్సరాలు మించిన) మగపిల్లల్లో 5 సం॥ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 57 | 75 | 51 | 57 |

ఈ పట్టికను పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. (స.నై.)

ఎ) విద్యారంగంలో ముందు వరుసలో ఏ ప్రాంతం ఉంది?

బి) నీ దృష్టిలో దేనికి అభివృద్ధిలో ప్రథమ స్థానాన్ని కేటాయిస్తావు. ఎందుకు?

8. ప్రపంచంలో 1500 సం॥లో 458 మి॥ యూరప్‌లో 84 మి. 1900లో ఆసియా జనాభా 1650, 2012లో 1052 మి. 2050లో ఆఫ్రికా జనాభా 1766 మి. ఆసియా 5268 మి॥ 1500 సం॥లో ఆఫ్రికా జనాభా 86, ఆసియా 243 మి॥. 1900 సం॥లో యూరప్–ఆఫ్రికా జనాభాలు 408 మరియు 133 మి॥లు. 2050 సం॥లో ప్రపంచ జనాభా 8909 మి॥లు 2050లో యూరప్ జనాభా 628 మి॥, 2012 లో 740 మి॥. ఆసియా జనాభా 1900లో 4250 మి॥, 1900 సం॥లో 947 మి॥లు. 2012లో ఆఫ్రికా జనాభా 1,052 మి॥లు.

**ప్రశ్న:** పై గణాంకాలను ఈ క్రింది పట్టికలో నింపండి. (స.వై.)

| ప్రాంతం/సం॥ | 1500 | 1900 | 2012 | 2050 |
|---|---|---|---|---|
| ప్రపంచం | | | | |
| ఆఫ్రికా | | | | |
| ఆసియా | | | | |
| యూరప్ | | | | |

9. భారతదేశ పటంలో కింది వానిని గుర్తించండి.

1) హిమాలయాలు   2) ... భూమి   4) థార్ ఎడారి



10. ఆధునిక దేవాలయాలుగా కీర్తింపబడ్డ ఆనకట్ట నిర్మాణాలు, ఇటీవల కాలంలో ప్రాంతాల మధ్య తీవ్ర పరిణామాలకు దారితీస్తున్నాయి. వీటి నిర్మాణంలో ప్రభుత్వాలు వ్యవహరించాల్సిన తీరును రాయండి. (ప్రశంస – సున్నితత్వం)

**III అతిలఘు సమాధాన ప్రశ్నలు :** **7 × 1 = 7 మా॥**

11. ప్రపంచీకరణ ప్రభావం ఉత్పత్తిదారులు, కార్మికులపై ఒకే విధంగా లేదు ఎలా? (వి.అ.)

12. ఒక దేశంలో లేదా ప్రాంతంలో ఒక నిర్దిష్ట కాలంలో ఉదాహరణకు 10 సంవత్సరాలలో ప్రజల సంఖ్యలో మార్పుని జనాభాలో మార్పు అంటారు. ఈ మార్పుని ఏ విధంగా వ్యక్తపరచవచ్చు. (వి.అ.)

13. కింది పట్టికను పరిశీలించి, ప్రశ్నకు జవాబును రాయండి.


| సాంప్రదాయ భారతీయ కాలాలు | | |
|---|---|---|
| ఋతువులు | తెలుగు నెలలు (చాంద్రమాన సంవత్సరం) | ఇంగ్లీషు నెలలు (సూర్యమాన సంవత్సరం) |
| వసంతం | చైత్రం – వైశాఖం | మార్చి – ఏప్రిల్ |
| గ్రీష్మం | జ్యేష్ఠ – ఆషాఢం | మే – జూన్ |
| వర్ష | శ్రావణం – భాద్రపదం | జులై – ఆగస్టు |
| శరత్ | ఆశ్వయుజం – కార్తీకం | సెప్టెంబరు – అక్టోబరు |
| హేమంతం | మార్గశిరం – పుష్యం | నవంబరు – డిసెంబరు |
| శిశిరం | మాఘం – ఫాల్గుణం | జనవరి – ఫిబ్రవరి |

**ప్రశ్న :** భారతదేశంలో ఏ ఏ నెలలో వర్షం సంభవిస్తుంది?

14. నేడు మహిళలు దాడులు పెరిగి, వారి ఉపాధి అవకాశాలు నిమిత్తం బయటకు వెళ్ళడంపై అభద్రతాభావం చోటుచేసుకుంటున్నది. భద్రతతో కూడిన సురక్షిత వాతావరణం కల్గించడాన్ని నీవు సూచించు మార్గం ఏమిటి? (స.అం.ప్ర.)

15. భారతదేశం – నైరుతి ఋతుపవనాల ప్రవేశం మ్యాపు (ప.నై.)

నైరుతి ఋతుపవనాలు ముందుగా మన దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తున్నాయి?




*పటం 3 : భారతదేశం – నైరుతి ఋతుపవనాల ప్రవేశం.*

**కిలోమీటర్లు**

16. మనదేశంలో ఏ రాష్ట్రములలో నైరుతి ఋతుపవనాలు ప్రభావం లేదు?

17. "సామాజిక ఆర్థిక ప్రగతికి అక్షరాస్యత కీలకమైనది" దీని గురించి నీవు ఏమంటావు.

**IV బహూళైచ్ఛిక ప్రశ్నలు. (18-21-వి.అ.)** **10 × 1/2 = 5మా॥**

18. దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం వస్తుసేవల విలువ. ( )

1) GDP 2) NDP 3) GNP 4) NNP

19. ఈ క్రింది వాక్యాలలో తప్పుగా పేర్కొనబడిన వాక్యం. ( )

1) ఉష్ణప్రాంతాలు భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్నవి.

2) కర్కటరేఖకు దక్షిణ ప్రాంతం ఉష్ణమండలంలో ఉంది.

3) భూఉపరితల ఉష్ణోగ్రతలు సూర్యపుటంపై ఆధారపడును.

4) ధృవాలపై పోవుకొద్దీ సగటు వార్షిక ఉష్ణోగ్రతలు పెరుగుదాయి.

20. IPCC అనునది ( )

1) అంతర్జాతీయ పోలీస్ వ్యవస్థ

2) శీతోష్ణస్థితి మార్పులపై ఏర్పడిన అంతర్జాతీయ వ్యవస్థ

3) అంతర్జాతీయ సముద్ర తీరప్రాంతాలపై ఏర్పడిన వ్యవస్థ

4) అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధిపై అంతర్జాతీయంగా ఏర్పడిన వ్యవస్థ

21. మద్ధతుధర (Minimum Support price) అనునది ( )

1) వినియోగదారులు చెల్లించే ధర


2) రైతులు ఎరువుల కొనుగోలుకు చెల్లించే ధర


3) ప్రభుత్వం రైతుల ఉత్పత్తులకొనుగోలుకు చెల్లించే ధర

4) టోకువ్యాపారస్తులు, దళారులు రైతులు ఉత్పత్తిలకు చెల్లించే ధర.

22. *గ్రాఫ్ 12.2: భారతదేశంలో శతకోటీశ్వరులకు ఉన్న మొత్తం సంపద (బిలియన్ రూ॥లలో)*

*గ్రాఫ్ 12.3: భారతదేశంలో శత కోటీశ్వరుల (బిలియనీర్ల) సంఖ్య పెరుగుదల*




ఈ గ్రాఫ్ సహాయంతో క్రింది ప్రశ్నలకు (22, 23) సమాధానాలు రాయండి. (స.నై.)

22. 2004 నండి 2011 వరకు బిలియనీర్ల సంఖ్యలో పెరుగుదల ఎంత ? ( )

1) 9 2) 12 3) 55 4) 46

23. 2011లో బిలయనీర్ల సంఖ్య పెరుగుదల ఏమి సూచించును. ( )

1) పేద వారి సంఖ్య తగ్గుదల 2) ఆదాయ అసమానతల తగ్గుదల

3) దేశ ఆర్థికాభివృద్ధి 4) ధనవంతులు/కోటీశ్వరుల సంఖ్యలో పెరుగుదల

24. దారిద్ర్యరేఖకు దిగువనున్న లేదా వారికి ప్రభుత్వం అందించే ఆహారధాన్యాలు (స.అ.ప్ర.) ( )

1) ప్రజాపంపిణీ వ్యవస్థలో లోపాలు

2) ప్రభుత్వ అజమాయిషే సరిగాలేకపోవడం

3) అవినీతి–నల్లబజారు వసుత్వలు తరలింపు (Black marketering)

4) పైవన్నీ

25. ఇటీవల కాలంలో పట్టణీకరణ పెరుగుటకు కారణం ఏమిటని నీవు భావిస్తున్నావు. (స.అం.స్ప.)( )

1) గ్రామీణప్రాంతాలకంటే పట్టణాలలో సౌకర్యాలు పెరుగుట

2) విద్య, ఉపాధి నిమిత్తం గ్రామీణులు పట్టణాలకు వలసవెళ్ళుట

3) గ్రామాలలో ఉపాధి, వైద్య, విద్య సదుపాయాలు లోపించుట

4) ప్రజలు పట్టణాలలో నివసించుటకు ఆసక్తి చూపించుట

26. మీ వద్ద ఆహారధాన్యాలు నిల్వ ఎక్కువగానే ఉన్నాయి. కరువు వచ్చింది. మీరు ఏమిచేస్తారు.

1) ఇంకా ఎక్కువగా ఆహారధాన్యాలు కొని నిల్వచేసుకుంటారు. ( )

2) మీ నిల్వలను అధికధరలను అమ్మడానికి ప్రయత్నిస్తారు.

3) ప్రభుత్వానికి సహాయం కొరకు లేఖ రాస్తాను.

4) నా అవసరాలు పోను మిగిలిన నిల్వలను లేనివారకి పంపిణీ చేస్తాను.

27. ఒక వ్యక్తి యొక్క సొంత నివాస స్థానం/ సొత ఊరు (Nativity) నీవు ఏవిధంగా నిర్ణయిస్తావు.

1) జన్మించిన ప్రాంతాన్ని బట్టి 2) తల్లిదండ్రుల జన్మస్థానాల్ని బట్టి ( )

3) ఎక్కువకాలం నివసించిన ప్రాంతాన్ని 4) పైవన్నీ